UTF
ఆం.ప్ర. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: 27677242 Fax No: 27650366 email: aputf2000@yahoo.com

ప్రచురణార్థం

తేది. 23. 04. 2011

# పాఠశాలలు, ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణకు నిబంధనలు జి.ఓ 55 విడుదల

ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలలు, ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయటానికి నిబంధనలను రూపొందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ నెం. 55ను శనివారం నాడు విడుదల చేసింది.

జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్‌గా, డి.ఇ.ఓ సభ్యకార్యదర్శిగా జిల్లా పరిషత్ సి.ఇ.ఓ, ఐ.టి.డి.ఎ ప్రాజెక్ట్ అధికారి, మున్సిపల్ కమీషనర్ సభ్యులుగా, రేషనలైజేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ జిల్లాలోని అన్ని యాజమాన్యాలలోని ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించేందుకు అధికారం కలిగి వుంటుంది.

ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ యాజమాన్యాలతో పాటు మునిసిపల్, గిరిజన సంక్షేమ, ఐటిడిఎ యాజమాన్యంలోని పాఠశాలల్లో కూడా రేషనలైజేషన్ ప్రక్రియను అమలు చేస్తారు.

ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ 2011 ఏప్రిల్ లో ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యుయేషన్ (పదవ తరగతి పరీక్షల మూల్యాంకనం) ముగిసిన వెంటనే ప్రారంభించాలి. రీడిప్లాయ్‌మెంట్ ద్వారా తరలించిబడిన ఉపాధ్యాయులందరూ 2011-12 విద్యాసంవత్సరంలో జూన్ 12న పాఠశాలల పున: ప్రారంభం రోజున కొత్త పాఠశాలలో చేరే విధంగా చూడాలి.

ఈ క్రమబద్ధీకరణ ప్రకియ ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభాని కల్లా పూర్తి చేయాలి. ఉపాధ్యాయ పోస్టులు సృష్టించడంగానీ, లేదా ఉన్న పోస్టులను రద్దు చేయడంగానీ జరగకుండా చూడాలని ప్రభుత్వం స్పష్టంగా అదేశించింది. ఒక జిల్లాలొని ప్రతి యాజమానాన్ని ఒక యూనిట్‌గా పరినణించి రేషన్‌లైజేషన్ నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

ఈ జి.ఓ అమలుపై సవివరమైన మార్గదర్శకాలను పాఠశాల విద్యా కమీషనర్ విడుదల చేస్తారు.

**పాఠశాలల్లో ఉండాల్సిన ఉపాధ్యాయ పోస్టుల (స్టాఫింగ్‌ప్యాట్రన్)**

ప్రాథమిక పాఠశాలలు (1నుండి 5 తరగతులవరకు)

| | |
|---|---|
| 19 మందిలోపు విద్యార్థులుంటే | 1 ఎస్‌జిటి, |
| 20 నుండి 60 వరకు | 2 ఎస్‌జిటి, |
| 61 నుండి 90 వరకు | 3 ఎస్‌జిటి, |
| 91 నుండి 120 వరకు | 4 ఎస్‌జిటి, |
| 121నుండి 150 వరకు | 5 ఎస్‌జిటి, |
| 151 నుండి 200 వరకు | 1హెచ్.ఎం. మరియు 5 ఎస్‌జిటి మెత్తం 6 |
| 201 నుండి 240 వరకు | 2 హెచ్.ఎం. మరిచు 6 ఎస్‌టిజి |

ఆపైన ప్రతి 40 మందికి 1ఎస్‌జిటి చొప్పున అదనంగా ఉంటారు. గరిష్టంగా 400 మంది విద్యార్థుల వరకు 1 హెచ్.ఎం.తో పాటు 11 మంది ఎస్‌జిటిలు ఉంటారు.

* ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని పోస్ట్ (ఎస్ఎఫ్ఎల్) స్కూల్ అసిస్టెంట్ హోదాతో సమానమైనప్పటికీ దానిని ఎస్జిటీ పోస్ట్గానే భావించాలి.

* ఇకముందు ఎస్ఎఫ్ఎల్ హెచ్.ఎం పోస్ట్ ప్రత్యేకంగా ఉండదు. పై న పేర్కొన్న విద్యార్థి నిష్పత్తికనుగుణంగా అవసరమైన ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుని పోస్ట్ను తరలిస్తారు.

**పాథమికోన్నత పాఠశాలలు : (1నుండి 7తరగతులు)**

* 1 నుండి 5 తరగతుల వరకు ప్రాథమిక పాఠశాలలకు నిర్దేశించిన నిబంధనలనే పాటించాలి.

* యుపిఎస్గా అప్ గ్రేడ్ చేయబడిన ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్ట్ ఉంటే దానిని ఎస్జిటిగానే పరిగణించాలి.

* యుపిఎస్లలో 6,7 తరగతుల బోధన కోసం త్రిబాషా సూత్రం మరియు ఇతర సబ్జక్టుల బోధనా అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యలను నిర్ణయించాలి.

* 6,7 తరగతులలో 120 మంది విద్యార్థులుంటే గణితం–1, సోషల్–1, తెలుగు, హిందీ పండితులు ఒక్కొక్కటి చొప్పున మొత్తం '4' పోస్టులు .

* 121 నుండి 150 వరకు పైనాలుగు పోస్టులకు తోడు అదనంగా జీవ శాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉండాలి.

* 151 నుండి 180 వరకు విద్యార్థులుంటే పై 5 పోస్టులకు అదనంగా ఇంగ్లీషు పోస్ట్తో సహా మొత్తం 6 పోస్టులు ఉండాలి.

* 181 నుండి 240 వరకు పై 6 పోస్టలతో పాటు అదనంగా ఒక ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్తో సహా మొత్తం 7 పోస్టులుండాలి.

* 241 నుండి 280 వరకు విద్యార్థులుంటే పై 7 పోస్టలతో పాటు అదనంగా మరొక గణితం స్కూల్ అసిస్టెంట్ ఉండాలి.

* 281 నుండి 315 వరకు 2మాథ్స్, 2 ఇంగ్లీషు, ఒక్కొక్క బయోసైన్స్, సోషల్ ఫిజికల్సైన్స్ స్కూల్ అసిస్టెంట్లు, తెలుగు, హిందీ గ్రేడ్–II పండితులతో సహామొత్తం 9 మంది ఉండాలి.

* 316 నుండి 350 వరకు మాథ్స్, సోషల్, ఇంగ్లీషు 2 చొప్పున, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ పండితులు ఒక్కొక్కటి చొప్పున మొత్తం 10 పోస్టులు వుండాలి.

* 351 నుండి 385 వరకు పై పది పోస్టులకు అదనంగా గ్రేడ్–II తెలుగు పండిట్ పోస్ట్తో సహా మొత్తం 11 పోస్టులు ఉండాలి.

* ప్రాథమికోతన్నత పాఠశాలల్లోని సీనియర్ స్కూల్ అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయునిగా వ్యవహరిస్తారు.

* స్కూల్ అసిస్టెంట్లు, భాషాపండితులు వారి వారి సబ్జక్టుతో పాటు అవసరాన్ని బట్టి ప్రధానోనపాధ్యాయుడు కేటాయించిన ఇతర సబ్జక్టులను కూడా బోధించాలి.

**ఉన్నత పాఠశాలలు : (6నుండి 10 తరగతులు)**

* విద్యార్థుల సంఖ్య 280 వరకు గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్, ఇంగ్లీష్, సోషల్, తెలుగు, హిందీ సబ్జక్టులకు ఒక్కొక్క స్కూల్ అసిస్టంల్లు మరియు పి.డి లేదా పి.ఇ.టి మొత్తం 9 మంది ఉండాలి.

* 281 నుండి 340 మంది విద్యార్థులకు అదనంగా ఒక గణితం, ఒక ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్లును కేటాయిస్తారు.

* 341 నుండి 400 వరకు పైపోస్టులకు తోడుగా ఒక తెలుగు స్కూల్ అసిస్టెంటను కేటాయిస్తారు. 400 పైబడిన పాఠశాలలకు ఒక క్రాఫ్ట్ లేదా మ్యూజిక్ ఉపాధ్యాయునితోపాటు ఆపైన ప్రతి 60 మంది విద్యార్థులకు 2 స్కూల్ అసిస్టెంట్ పోస్టులను సబ్జక్టు ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తారు. ఆవిధంగా 1180కి పైబడి 1240 మంది వరకు విద్యార్థులున్న పాఠశాలలో గణితం, ఆంగ్లం, సోషల్, బయోసైన్స్, తెలుగు సబ్జక్టులకు 5 చొప్పుదన, ఫిజికల్ సైన్స్–4, హిందీ (ద్వితీయ భాష)–3, పి.ఇ.టి./ఎస్(పి.ఇ)–2, క్రాఫ్ట్/మ్యూజిక్–1 మొత్తం 36 పోస్టులు ఉండాలి.

**విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల నుండి అదరపు పోస్టలను తరలించడాలనకి నిబంధనలు**

**ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలు**

పైన పేర్కొన్న ఉపాధ్యాయ, విదార్థి నిష్పత్తికి మించి ఉన్న ఉపాధ్యాయ పోస్టలను పిఎస్/యుపియస్‌లలోని ఎస్‌జిటి పోస్టలనైతే అదే మండలంలోని పిఎస్/యుపియస్ లకు తరలించాలి.

అ మండలంలో అవసరం లేని యెడల వెనుకబడిన మండలంలకు ప్రాధ్యాన్యతనిస్తూ ఇతర మండలాలలో సర్దుబాటు చేయాలి. ఎస్‌జిటి యేతర పోస్టులను అవసరమైన హైస్కూల్ లేదా యుపి స్కూళ్ళను తరలించాలి. ఈ సందర్భంలో IV, III, II, I ప్రాంతాల పాధ్యానతా క్రమాన్ని పాటించాలి.

**అ్రదనపు ఉపాధ్యాయు గుర్తింపు**

పాఠశాలలోని జూనియర్ ఉపాధ్యాయుని అదనపు ఉపాధ్యాయునిగా గుర్తించాలి. ఒక వేళ సీనియర్ ఉపాధ్యాయుడు పాఠశాల నుండి వెళ్ళడానికి ఇష్టపడితే అతనికి అవకాశం ఇచ్చి అతనినే అదనపు ఉపాధ్యాయునిగా ప్రకటించాలి.

**అదనపు ఉపాధ్యాయల సర్దుబాటు (పోస్టింగ్)**

అదనంగా గుర్తించబడిన ఉపాధ్యాయులను సీనియాటీ ప్రాతిపదికన అందుబాటులో గల ఖాళీలలో కౌన్సిలింగ్ నిర్వహించి బదిలీ చేయాలి.

ఉన్నత పాఠశాలల్లో అవసరమైన పోస్టల కంటే మంజూరైన పోస్టులు తక్కువగా ఉన్న యెడల ఆ ఉన్న పోస్టలనే మొత్తం పోస్టులుగా సరిపెట్లుకుని స్టాఫ్‌ప్యాట్రన్‌ను పాటించాలి. ఒక సబ్జక్టులో 2 పోస్టులు అవసరమైన చోట ఒకే పోస్ట్‌తో సరిపెట్టుకోవాలి.

## అదనపు పోస్టులు మంజూరు లేకుంటే ఏం ప్రయోజనం ? - యుటీయఫ్

ఉపాధ్యాయ పోస్టలను భారీ స్థాయిలో రేషనలైజేషన్ చేయడానికి ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం, అవసరమైన పాఠశాలల్లో అదనపు పోస్టులు సృష్టించకుండా ఉన్నవాటితోనే సరిపెట్టుకోవాలంటే ఏం ఒరుగుతుందని యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావు విమర్శించారు.

ఉన్నత పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఎస్‌జిటి, పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయడం ద్వారానైనా సబ్జక్టు టీచర్ల కొరతను కొంత మేరకైనా అధిగమించవచ్చని యుటియఫ్ నాయకులు సూచించారు. రేషనలైజేషన్ ద్వారా అదనంగా గుర్తించిన ఉపాధ్యాయులకు విడిగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారాలేక సాధారణ బదిలీల కౌన్సెలింగ్‌లో కలిపి బదిలీలు నిర్వహిస్తారా స్పష్టం చేయాలని ఎన్.నారాయణ, ఐ.వెంకటేశ్వరరావులు ప్రభుత్వాన్ని కోరారు.

| | |
|---|---|
| **(ఎన్. నారాయణ)** | **(ఐ. వెంకటేశ్వర రావు)** |
| అధ్యక్షులు | ప్రధానకార్యదర్శి |